

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 02 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 03, డిసెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# దివ్యాంగులను విస్మరిస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాలి !





డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

- ప్రభుత్వాలు దివ్యాంగులను పట్టించుకోవడం లేదు
- దివ్యాంగుల హక్కులకు దిక్కు లేకుండా పోతుంది
- వికలాంగులను మానసికంగా వేధిస్తే గొప్పోళ్లైయిపోతారా
- అంగవైకల్యం శరీరానికే కానీ మేధస్సుకు కాదు
- దివ్యాంగులపై దాడులకు పాల్పడితే కఠినాతి కఠినంగా శిక్షించాలి
- దివ్యాంగుల చట్టాలను కఠిన తరం చేయండి
- మాట మారుస్తున్న ప్రభుత్వాలను యాది మరువాల్సిందే
- సోయిలేని ప్రభుత్వాలు కాయలు తప్పుతున్నాయి
- అందరూ అయ్యో అనే వాళ్లే తప్ప ఆదుకునే వాళ్ళు ఎక్కడ
- అన్ని వర్గాలకు ఒకన్యాయం దివ్యాంగులకు ఒక న్యాయమా
- డాక్టర్ బరిగెల శివ
- అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా
- ప్రొఫెసర్ శ్రీనివాస రావు పెదమళ్ళ ప్రజా పాలనా శాస్త్ర విభాగం
- కాకతీయ యూనివర్సిటీ వరంగల్ ..9866067910

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ప్రపంచ పరిజ్ఞానం కలిగిన దివ్యాంగులను పనికట్టుకొని వేధిస్తే రెప్పపాటులో పతనయమైపోతారు జాగ్రత్త అంటూ డాక్టర్ బరిగెల శివ హెచ్చరించారు.నేడు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి దివ్యాంగులకు, వికలాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బరిగెల శివ వికలాంగుల భద్రత పట్ల తన సదుద్దేశాన్ని తెలియజేస్తూ వికలాంగుల చట్టాల పట్ల వికలాంగుల హక్కుల పట్ల వికలాంగుల రక్షణ పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న పార్టీలను,ప్రభుత్వాలను ప్రజలు విస్మరించే రోజులు తప్పకుండా వస్తాయని పేర్కొన్నారు.దివ్యాంగుల హక్కుల వాటాను దివ్యాంగులకు ఇవ్వాల్సిందేనంటూ గట్టిపట్టు పడుతున్నారు.దివ్యాంగుల సంఖ్యను బయట పెట్టలేని ప్రభుత్వాలు పరిపాలన అభివృద్ధిని ఏ విధంగా కొనసాగిస్తారు అంటూ సూటిగా ప్రశ్నించారు.నమ్మించి మోసగిస్తున్నోళ్ళపై దివ్యాంగుల గోస ఊరికే పోదంటూ హెచ్చరించారు.వ్యవస్థలను కాపాడుకోవడం కోసం సద్యాంగులు చేస్తున్న ప్రయత్నాల కన్నా దివ్యాంగులు 100 రేట్లు ఎక్కువగా శ్రమిస్తూ కృషి చేయగలరని స్పష్టం చేశారు.సవ్యాంగులు శరీర దారుఢ్యంతో పోరాటాలు చేస్తే వికలాంగులు మేదస్సుతో పోరాటం చేయగల సమర్థవంతులన్న సంగతిని సబ్బండ వర్గాలు పసిగట్టాల్సిందేనన్నారు. అవమానాలను, అవహేళనలను తట్టుకొని నిలబడగల శక్తిమంతులలో వికలాంగులే అత్యంత సమర్థవంతులని కొనియాడారు. హామీలు ఇవ్వడం ప్రభుత్వాల

- మిగతా 2లో..

## పాలకుర్తి అభివృద్ధికి ఝాన్సీ రెడ్డి

డాక్టర్ బరిగెల శివ ఆత్మీయ భేటీ

ప్రాంత అభివృద్ధి - పార్టీ బలోపేతం - ప్రజా సమస్యల పరిష్కారంపై విస్తృత చర్చ

కీలక నిర్ణయాలను బలపరుస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఝాన్సీ రెడ్డి

పాలకుర్తి నియోజకవర్గంలో మెజార్టీ స్థానాల గెలుపు కోసం కృషి చేస్తున్నారు

2



## పాలకుర్తి ప్రజలకు మేలు చేస్తున్న ఎమ్మెల్యే

ప్రజా రుణం తీర్చుకోవడం కోసం పరితపిస్తున్నారు

ప్రభుత్వ పథకాల అమలు పక్కాగా జరుగుతున్నాయి

అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

బంగారు భవిష్యత్తును పక్కనపెట్టి ప్రజాసేవ కోసం కష్టపడుతున్నారు

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో జైభీమ్ టీవీ చైర్మన్ బరిగెల శివ ఆత్మీయ భేటీ

2



## గుట్కా పాన్ మసాలా పరిశ్రమపై కేంద్రం కొత్త చట్టం

యంత్రాల సామర్థ్యంపై పన్ను విధింపు

2



## తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు సీఎంలకు ప్రత్యేక ఆహ్వానం

సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం

2




## ఏపీలో సంచలనం

ఐఏఎస్ అధికారి కూతురు ఆత్మహత్య

అత్తింటి వేధింపులా? తండ్రి చేతిలో హత్యనా?

3



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# దివ్యాంగులను విస్మరిస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాలి !

మొదటి పేజీ తరువాయి

వంతే మోసగించడం కూడా ప్రభుత్వ వంతె అవుతున్నట్లుగా వికలాంగులను విస్మరిస్తున్నారని పదేపదే గుర్తు చేస్తున్నారు.అంగవైకల్యం శరీరానికి తప్ప మేధస్సుకు కాదని వికలాంగుల మేధస్సుకు ప్రపంచాన్ని శాసించే శక్తిలే తలవంచుతున్నాయన్నారు.ప్రస్తుతం వికలాంగులపై కొనసాగుతున్న ఇంతటి నిర్లక్ష్యాన్ని ఎప్పుడూ చూడలేదని అట్టిది ఎంతటి పరిస్థితులకు దారితీస్తుందో రాజకీయ పార్టీలు ప్రభుత్వాలు పసిగట్టలేకపోతున్నాయన్నారు.భారత రాజ్యాంగం కల్పించిన హక్కులలో వికలాంగుల రక్షణ కోసం నిర్మించబడిన చట్టాలను కఠినాతి కఠిన తరం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.దివ్యాంగులు ప్రశ్నిస్తే దాడులు చేస్తామనే మూర?పు సంస్కృతి మార్చబడాలంటే వికలాంగుల చట్టాలు అత్యంత స్థాయిలో బలపరచబడాలని వాటికోసం ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలను అమలుపరచాల్సి ఉందన్నారు.ఉద్యోగ, అధికార, నామినేటెడ్,రాజకీయ, అన్ని విభాగాలలో వికలాంగుల రిజర్వేషన్ల వాటాలను వాళ్లకు రాకుండా అడ్డుపడుతున్న అదృశ్య శక్తుల భరతం పట్టాల్సిందే అంటూ హెచ్చరించారు.

**వికలాంగులు మానసిక దృఢత్వం కలవారు**

**ఆచార్య శ్రీనివాసరావు పెదమళ్ళ**

దివ్యాంగులను కించపరిచే వారిపై చర్యలు తీసుకునేందుకు వీలుగా ఎస్సీ, ఎస్టీ చట్టం లాంటి కఠినమైన చట్టాలు అవసరమని సాక్షాత్ దేశ సర్వోన్నత న్యాయస్థానం పేర్కొన్న ద%శీ%టేనే మన దేశంలో దివ్యాంగుల పరిస్థితి ఎంత దయనీయ పరిస్థితుల్లో ఉన్నదో కొట్టొచ్చినట్లు కనపడుతున్నదనుదనుటలోఎటువంటి సందేహం లేదనేది జగమెరిగిన సత్యం. దివ్యాంగులకు రక్షణ,గౌరవం,మర్యాదలు కల్పించేందుకు కఠిన చట్టాలు తీసుకొని రావాలని కూడా సూచించడం జరిగింది. సభ్య సమాజంలో అన్ని వర్గాల కన్న దివ్యాంగులనే అత్యంత అవమానాలకు , అవహేళనలకు, అపహాస్యాలకు, దోపిడీలకు గురి చేయడం షరా మామూలుగా కొనసాగుతుండటం హేయనీయం. ప్రతి సంవత్సరం దివ్యాంగుల దినోత్సవాలు కంటి తుడుపు చర్యగా జరపడం తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి పట్ల ఏలుతున్న ప్రజా స్వామ్య ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుండటం కడు శోచనీయం. కనీసం రాజ్యాంగంలో ఉన్న హక్కులను గానీ దివ్యాంగులకు ఉన్న చట్టాలను నిబద్ధతతో అమలు చేయడానికి సోయి, తీరిక పాలనా అధిపతులకు, రాజకీయ అధిపతులకు లేకుండా పోతుంది. అసలు దివ్యాంగుల హక్కుల చట్టం లో ఉన్న హక్కులు పాలనా అధిపతులకు,రాజకీయ అధిపతులకు అవగాహన కల్పించడానికి, సకలాంగ ప్రజలకు చైతన్యం కల్పించడానికి అధికార ప్రభుత్వాలు చొరవ చూపడం లేదనేది జగద్విదితం. ఒకవైపు సకలాంగుల వెక్కిరింతలు మరొక వైపు మీడియాల్లో దివ్యాంగుల అవభావలను జోడించి , కించపరిచే పద జలాలతో నిత్యం అవహేళనలకు గురి చేస్తూ పైత్యాషిక ఆనందం పొందుతున్నారు. ఐక్యరాజ్య సమితి సభ్య దేశాల సామాజిక, సంస్కృతులానుగుణంగా అంగవైకల్యం తగిన ఆధారాలు,ఆయన అవసరాలు,పనులు జాతీయ స్థాయిలో ఉండాలని సూచించిన మన దేశంలో అది కాగితాలకే పరిమితం అయినాయి. అంగవైకల్యం వారికి "పరిపాలనా విధానంలో పెద్ద పీట వెయ్యడమనేది " దివ్యాంగుల సమస్యకి పరిష్కారం చూపడమే గాక శ్రేయో రాజ్యానికి అది ఎంతైనా అవసరమనేది తెల్వని పరిస్థితుల్లో పాలనా కొనసాగడం విచారకరం. అంగవైకల్యం కల్గిన వారు వారికంటూ స్వతంత్ర భావాలు కల్గి ఉండే విధంగా పాలనా చేయకుండా సమాజంచే హిసించబడే సాంఘిక, ఆర్థిక, రాజకీయ%శీ%గా చివరి స్థానం కల్పిస్తున్నారు.దివ్యాంగుల్లో సర్వత్రా మార్పు రావడానికి సమాజ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని తగిన ప్రాధాన్యత కల్పించినట్లయితే వారికంటూ స్వతహాగా ,సొంతంగా ఉన్న ప్రతిభా పాటలతో సమాజాభివృద్ధి లో భాగం అవుతారు. కాని దివ్యాంగులను బలహీన పర్చడం, ఆటంకం కలిగించడం పరిపాటిగా మారుస్తున్నారనేది వాస్తవం. కుటుంబ సభ్యుల అమాయకత్వం, అజ్ఞానంతో నిర్లక్ష్యానికి గురికావడం మరొకవైపు సమాజంలో సకలాంగుల శారీరక ఆధిపత్యాలు,మానసిక, శారీరక దాడులు మూలంగా దివ్యాంగులు ఎప్పుడూ పరాయి వాళ్ళు అవుతూ జీవన ప్రయాణం కొనసాగించవలసిన దౌర్భాగ్యం వర్ధిల్లుతుంది. దివ్యాంగులు ఆర్థిక స్వాల%శీ%భన,ఆర్థిక స్వేచ్ఛ సాధారణ అవసరాలు,విలాసం కొరకు ఉన్న సంక్షేమ పథకాలు భిక్షాటన వేసినట్లుగా అమలు చేస్తున్నారే కాని జనాభా ప్రాతిపదికన వారి వాటా ప్రకారం నిధులు కేటాయించటం చేయటం లేదు.విచిత్రమేమిటంటే జనాభా లెక్కలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులు ఎంత మంది ఉన్నారనేది బయట పెట్టలేదంటేనే వారి పట్ల ఉన్న శ్రద్ధ సెర్చి లైట్ వేయకుండానే కనపడుతుంది. రాష్ట్రంలో పని చేసిన ముఖ్యమంత్రిల్లో కొంతవరకు అప్పుడు వైయస్ రాజశేఖరరెడ్డి సానుకూలంగా స్పందించటం జరిగిన తర్వాత దివ్యాంగులు తన హక్కుల కోసం నిత్యం పోరాటం చేస్తూనే ఇంకో వైపు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం ఉద్యమాలు చేశారనేది యదార్థం. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత పది సంవత్సరాలలో కేసీఆర్ పాలనలో ఒక పెన్షన్ కే పరిమితం చేసి ఎన్నో విధాలుగా అవమాన పరచడమే కాక మోసం చేసినారు. దీని మూలంగా గంపేడు ఆశతో "మార్పు" కోసం దివ్యాంగులు కాంగ్రెస్ కు బ్రహ్మ రథం పట్టి గెలవడానికి కృషి చేసినారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోల్లో దివ్యాంగులకు ఆరు వేలు పెన్షన్ మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగస్వామ్యం కల్పిస్తామని ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలైనా చడీ చప్పుడు చేయక పోవడం ఎంతో మనోవేదనకు గురి చేస్తుంది. ఏ చరిత్ర చూసిన ఏముంది గర్వకారణం అన్నట్లుగా ప్రతి పార్టీ ప్రతి ఎన్నికల్లో దివ్యాంగుల ఓటు బ్యాంకును దోపిడి చేస్తున్నాయి. దివ్యాంగుల పట్ల మాత్రం అంటరాని తనంను ప్రదర్శిస్తుండటం కోస మెరుపు.ఓట్లు వేయించుకున్న ప్రజా ప్రతినిధులు దివ్యాంగుల సమస్యలు విషయం మాట్లాడితే ఏమైనా ముత్యాలు రాలిపోతాయి ఏమో అని పెదవి విప్పకపోగా అత్యంత వివక్షత చూపడమే కాక నిమ్మకు నీరెత్తినట్లుగా నిర్లక్ష్యంతో వ్యవహరిస్తుండటం వల్ల దివ్యాంగుల మనస్సులు గోషిస్తున్నాయి.పురిటి నొప్పుల బాధ తల్లికే తెలుస్తుందన్నట్లుగా మా ఉసురు తగలక పోదా అని ఎదురు చూస్తు%శీ%డటం తప్ప ఏమి చేయలేని నిస్సయత స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు...పారాడే వయస్సు నుండి పోరాటాలు నేర్చుకొన్న దివ్యాంగులు పోరాడితే ఇంకా పోయేది ఏమీ లేదని మేల్కొని అన్ని రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెప్పి స్థానిక ఎన్నికలలో చరమ గీతం పాడవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ దిశలో దివ్యాంగులందరూ ఐక్యత కావలిసిన అవసరం ఉంది.

## పాలకుర్తి అభివృద్ధికి ఝాన్సీ రెడ్డి, డాక్టర్ బరిగెల శివ ఆత్మీయ భేటీ

ప్రాంత అభివృద్ధి - పార్టీ బలోపేతం - ప్రజా సమస్యల పరిష్కారంపై విస్తృత చర్చ

కీలక నిర్ణయాలను బలపరుస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఝాన్సీ రెడ్డి

పాలకుర్తి నియోజకవర్గంలో మెజార్టీ స్థానాల గెలుపు కోసం కృషి చేస్తున్నారు



**పాలకుర్తి(జై భీమ్ న్యూస్)**

పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిని జైభీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ ఆత్మీయంగా కలిసి పలు కీలక అంశాలపై సవివరంగా చర్చించారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, గ్రామీణ వాస్తవాలు, ప్రజా సేవల లోపాలు, పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలు వంటి విషయాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. అదేవిధంగా పార్టీ కార్యకర్తలను మరింతగా ఉత్సాహపరచడం, యువతను రాజకీయాల్లో సక్రమ దిశలో నడిపించడం, ప్రజలకు చేరువగా సేవలను విస్తరించడం వంటి అంశాలపైనా ఇద్దరూ అభిప్రాయాలు పంచుకున్నారు.ప్రస్తుతం పాలకుర్తి నియోజకవర్గంలో నిర్వహించబడుతున్న స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తి బాధ్యతగా తీసుకున్న ఝాన్సీ రెడ్డి మెజార్టీ స్థానాలను గెలిపించుకొని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి ఎంతో కృషి చేస్తున్నారని కీలక సమావేశంలో భాగంగా చర్చ నియాంశమైంది.కొన్ని గ్రామాలను ఏకగ్రీవం చేస్తుండడంతో పాటు మరికొన్ని గ్రామాలను ప్రజాభివృద్ధితో గెలిపించుకొని తీరాలని పట్టుబడుతున్నట్లు సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీ రెడ్డి విశ్వాసం బలపడుతున్నట్లుగా ఉంది. ప్రాంత ప్రజల అవసరాలకు అనుగుణంగా కార్యక్రమాలను రూపొందించడం, అభివృద్ధి పనుల్ని వేగవంతం చేయడం, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేస్తూ ప్రతి ఇంటికి చేరేలా ప్రజాసేవలను కొనసాగించాలనే దృఢ నిశ్చయంతో ఇద్దరూ ముందుకు సాగాల్సిందిగా నిర్ణయించారు.

## తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు సీఎంలకు ప్రత్యేక ఆహ్వానం

సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ కు ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులను ప్రత్యక్షంగా ఆహ్వానించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఈ నేపథ్యంలో, తెలంగాణ మంత్రులు వ్యక్తిగతంగా ఆయా రాష్ట్రాలకు వెళ్లి ముఖ్యమంత్రులను కలసి ఆహ్వాన లేఖలు అందజేయనున్నారు. ఈ నెల డిసెంబర్ 4న మంత్రుల బృందం అన్ని రాష్ట్రాలకు బయలుదేరనుంది.

**ఎవరెవరు ఏ రాష్ట్రాలకు వెళ్లాలి.. జాబితా ఖరారు**

**మంత్రి/రాష్ట్రాలు**

భట్టి విక్రమార్క (డిప్యూటీ సీఎం జార్ఖండ్

ఉత్తమ్ కుమార్ రెడ్డి-జమ్మూ కాశ్మీర్, గుజరాత్

దామోదర్ రాజనర్సింహ-పంజాబ్, హర్యానా

కోమటిరెడ్డి వెంకటరెడ్డి-ఆంధ్రప్రదేశ్, కేరళ

దుద్దిళ్ల శ్రీధర్ బాబు-కర్ణాటక, తమిళనాడు

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి-ఉత్తరప్రదేశ్

పొన్నం ప్రభాకర్ -రాజస్థాన్

కొండ సురేఖ-ఛత్తీస్‌గఢ్

సీతక్క- వెస్ట్ బెంగాల్

తుమ్మల నాగేశ్వరరావు-మధ్యప్రదేశ్

జూపల్లి కృష్ణారావు-అస్సాం

వివేక్ వెంకటస్వామి-బీహార్

వాకిటి శ్రీహరి-ఒడిస్సా

అడ్లూరు లక్ష్మణ్ కుమార్-హిమాచల్ ప్రదేశ్

మొహమ్మద్ అజారుద్దీన్-మహారాష్ట్ర

**జాతీయ నాయకులకు ప్రత్యేక ప్రణాళిక..**

ఢిల్లీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు, ప్రముఖ ఎంపీలకు ఆహ్వానాలు అందించే బాధ్యత తెలంగాణ ఎంపీలు నిర్వహించనున్నారు. ఈ గ్లోబల్ సమ్మిట్ ద్వారా తెలంగాణలో పెట్టుబడులు, పరిశ్రమలు, ఇన్నోవేషన్, టెక్నాలజీ, రాబోయే అభివృద్ధి దిశపై దేశ-విదేశాలకు శక్తివంతమైన సందేశం వెళ్లే అవకాశం ఉందని అధికారిక వర్గాలు వెల్లడించాయి.

## పవన్ కల్యాణ్ పై తెలంగాణ నేతల ఆగ్రహం... స్పందించిన జనసేన పార్టీ

**అమరావతి, డిసెంబర్ 2 (జై భీమ్ న్యూస్) :**


ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను వక్రీకరించవద్దని జనసేన పార్టీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. రాజోలు నియోజకవర్గంలో పర్యటించిన సమయంలో రైతులతో ముచ్చటిస్తూ చెప్పిన మాటలను వక్రీకరిస్తున్నారని ఆ ప్రకటనలో జనసేన పేర్కొంది. ఇరు రాష్ట్రాల మధ్య సుహృద్భావ వాతావరణం నెలకొన్న తరుణంలో ఇలా మాటలను వక్రీకరించవద్దని విజ్ఞప్తి చేసింది. ఆయన చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, అద్దంకి దయాకర్ తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని తెలంగాణ నాయకుల నుంచి డిమాండ్లు వినిపించాయి. ఈ క్రమంలో జనసేన నుంచి ఈ ప్రకటన వెలువడింది.

## కమలాపూర్ కేజీబీవీలో మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహణ

పరీక్షల ఒత్తిడిని తగ్గించుకోవాలి

సైకియాట్రిస్ట్ డాక్టర్ కూచనపల్లి ప్రహసిత్ సూచనలు

**కమలాపూర్, 2డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**




కమలాపూర్ కేజీబీవీ పాఠశాలలో విద్యార్థుల కోసం మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న సైకియాట్రిస్ట్ డాక్టర్ కూచనపల్లి ప్రహసిత్ మాట్లాడుతూ, విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా ఉండేందుకు పాటించాల్సిన పద్ధతులను వివరించారు. విద్యార్థులు ప్రణాళికబద్ధంగా సబ్జెక్టుల వారీగా చదువు ఏర్పాట్లు చేసుకోవాలి, స్పష్టమైన లక్ష్యాన్ని ఎంచుకొని దాని సాధనకు క్రమశిక్షణతో కృషి చేయాలని సూచించారు. నిద్రలేమి, చదువు టెన్షన్, ఆహారపు విధానాల్లో మార్పులు, నిరాశ వంటి అంశాలు మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని తెలిపారు. పాస్ అవుతామా లేదా ఫెయిల్ అవుతామా అనే భయంతో కాకుండా పట్టుదలతో చదవాలని విద్యార్థులకు ప్రహసిత్ సూచించారు. అలాగే, ఎవరికైనా భయం, ఆందోళన లేదా ఆత్మహత్య ఆలోచనలు కలిగితే వెంటనే 14416 టెలి%-%మానస్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు.

**వ్యక్తిగత-పరిసరాల పరిశుభ్రత అత్యంత ముఖ్యం.. డాక్టర్ నాగరాజు**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా ఆరోగ్య రక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. శీతాకాలంలో సాధారణంగా ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అర్చన, హెచ్.ఈ.ఓ. రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీలో సంచలనం

ఐఏఎస్ అధికారి కూతురు ఆత్మహత్య

అత్తింటి వేధింపులా? తండ్రి చేతిలో హత్యనా?



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కార్పొరేషన్ సెక్రటరీ, ఐఏఎస్ అధికారి చిన్న రాముడు కూతురు మాధురి సాహితి బాయి (27) గురువారం తాడేపల్లి నవోదయ కాలనీలోని తన తల్లిదండ్రుల ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. సాహితి బాయి గత 8 నెలల క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన నంద్యాల జిల్లాకు చెందిన రాజేష్ నాయుడును ప్రేమించి వివాహం చేసుకుంది. వివాహం తర్వాత ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తడంతో రెండు నెలల క్రితం సాహితి తల్లిదండ్రుల ఇంటికి వచ్చి ఉంటోంది. ఈ ఘటనపై తండ్రి చిన్న రాముడు ఆవేదన వ్యక్తం చేస్తూ, "నా కూతురు అత్తింటి వేధింపులు, రాజేష్ నాయుడు మానసిక ఒత్తిడి వల్లే మనస్తాపంతో ఆత్మహత్య చేసుకుంది" అని ఆరోపించారు. మరోవైపు భర్త రాజేష్ నాయుడు తీవ్ర కౌంటర్ ఆరోపణలు చేశాడు. "నా భార్య గర్భవతిగా ఉంది. ఆమె ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదు. ఆమె తల్లిదండ్రులే ప్రేమ వివాహాన్ని జీర్ణించుకోలేక హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ మేరకు నంద్యాల ఎస్పీకి వినతిపత్రం ఇచ్చి, మృతదేహం తనకు అప్పగిస్తే తానే అంత్యక్రియలు నిర్వహిస్తానని, సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఫోరెన్సిక్ నిపుణులు స్పాట్‌ను పరిశీలించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. ఈ ఘటన రెండు కుటుంబాల మధ్య తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. రాజకీయ, సామాజిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# తెలంగాణ మలి దశ ఉద్యమరాలు సదరం ఎల్లమ్మ మృతి

**ఉద్యమకారుల సంఘం ప్రగాఢ సంతాపం**
**తెలంగాణ సమాజం కోల్పోయిన స్ఫూర్తిదాయక యోధురాలు**

**ఎల్కతుర్తి, 3 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

ఎల్కతుర్తి మండలంలోని వీరనారాయణపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమరాలు సదరం ఎల్లమ్మ మృతి చెందడం తెలంగాణ ఉద్యమవర్గాలను కలిచివేసింది. ఆమె మరణం బాధాకరమని, తెలంగాణ ఉద్యమానికి ఆమె అందించిన సేవలు మరువలేనివని తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు వెల్లడించారు. మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిమ్మల మనోహర్ మాట్లాడారు. ఎల్లమ్మ అక్క తెలంగాణ ఉద్యమంలో అత్యంత కష్టకాలంలో నిలబడి పోరాడిన ధైర్యవంతురాలు. గ్రామాల్లో అవగాహన కల్పించడం నుంచి ఉద్యమకారులకు భరోసా ఇవ్వడం వరకు ఆమె పాత్ర అపారమైనది. ఆమె మరణం మాకు వ్యక్తిగత నష్టమే కాకుండా, ఉద్యమవర్గాలకు పెద్ద లోటు అని అన్నారు. ఎల్లమ్మ ఉద్యమ సమయంలో యువతలో చైతన్యం నింపి, గ్రామీణ స్థాయిలో మహిళలను ఒకచోట చేర్చి తెలంగాణ కోసం పోరాటం కొనసాగించడంలో కీలక పాత్ర పోషించినట్లు కూడా ఆయన గుర్తుచేశారు. ఆమె జీవించినంత కాలం సామాజిక సేవలో ముందుండిన విషయాన్ని నాయకులు స్మరించుకున్నారు. పరామర్శ కార్యక్రమంలో పాల్గొన్న మర్రి శ్రీనివాస్, జూపాక శ్రీనివాస్, పుట్ట ప్రతాప్, మర్రి అమరేందర్, మేకల రాజయ్య, పల్లె సమ్మక్క, శాంతమ్మ, భాగ్యమ్మ, వజ్రమ్మ, రాధమ్మ, కమలాబాయి తదితర ఉద్యమకారులు ఎల్లమ్మ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఉద్యమకారులు మాట్లాడుతూ, తెలంగాణ కోసం నిర్విరామంగా పనిచేసిన మహిళా యోధురాళ్లు ఎంతోమంది ఉన్నారు. అందులో ఎల్లమ్మ అక్క ప్రత్యేకం. ఆమె వంటి సేవాభావం నిండిన నాయకురాలి మరణం గ్రామానికి, ఉద్యమానికి తీరని లోటు అని చెప్పారు. మృతురాలి కుటుంబ సభ్యులకు సంఘం తరఫున సానుభూతి తెలియజేస్తూ, అవసరమైన సహాయాన్ని



అందిస్తామని ఉద్యమకారులు ప్రకటించారు.

## శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణంలో రాతి నిర్మాణాలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలి

**రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**





**ములుగు, 2 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణంలో రాతి నిర్మాణాలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని, మేడారం రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కెకాన్, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదివాసి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా గద్దెల ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న రాతి నిర్మాణాలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని, రహదారి విస్తరణ పనులలో వేగం పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న క్యూ లైన్స్ రెలింగ్ పనులను మేడారం స్తూపం వద్ద సర్కిల్ సుందరీకరణ పనులను, పరిశీలించి జాతర సమీపిస్తున్న తరుణంలో ముందస్తు వనదేవతల సందర్శనార్థం మొక్కులు చెల్లించడానికి వచ్చే భక్తులకు ఆటంకం కలగకుండా చూడాలని మాస్టర్ ప్లాన్ ప్రకారం నిర్దేశించిన గడువులోపు అభివృద్ధి పనులను పూర్తిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అమరావతికి రెండో విడత భూ సమీకరణ

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**అమరావతి,డిసెంబర్ 2(ఆర్ఎన్ఎ):**

ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధిలో భాగంగా రెండో విడత భూసమీకరణకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవలి కేబినేట్‌లో ఈభూముల సేకరణకు ఆమోదించారు. ఏడు గ్రామాల్లో 16,666.57 ఎకరాల పట్టా, ఎసైన్డ్ భూమి సమీకరణ బాధ్యతను సీఆర్డీఏ కమిషనర్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని వైకుంఠపురంలో 1,965 ఎకరాలు, పెద్దమద్దూరులో 1,018 ఎకరాల పట్టా, యండ్రాయి గ్రామ పరిధిలో 1,879 ఎకరాల పట్టా, 46 ఎకరాల అసైన్డ్ భూమి.. కర్లపూడి లేమ్లలెలో 2,603 ఎకరాల పట్టా భూమి, 51 ఎకరాల అసైన్డ్ భూమిని సమీకరించనున్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలోని హరిశ్చంద్రపురంలో 1,448.09 ఎకరాల పట్టా, 2.29 ఎకరాల అసైన్డ్, పెదపరిమిలో 5,886.18 ఎకరాల పట్టా మరో గ్రామం కలిపి మొత్తం 7 గ్రామాల్లో 16,562.52 ఎకరాల పట్టా భూములు, 104.01 ఎకరాల అసైన్డ్‌భూముల్ని సమీకరించాలని సీఆర్డీఏ కమిషనర్‌ను ఆదేశించింది. ఈ భూసమీకరణలో 3,828.30 ఎకరాల ప్రభుత్వ భూమి కూడా ఉంది.

## పదవీవిరమణ అనంతరం సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**వరంగల్, 2 డిసెంబర్ 2025 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులను మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారికి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, పోలీస్ శాఖకు ఎన్నో సంవత్సరాలు సేవ చేసి పదవీవిరమణ చేస్తున్న అధికారులు నేటి తరం పోలీసులకు ఆదర్శప్రాయులు అని ప్రశంసించారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవ కార్యక్రమాల్లో పాల్గొనాలి అని సూచించారు. అలాగే, రిటైర్మెంట్ తర్వాత ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి. ప్రభుత్వం అందించే నిధులను భవిష్యత్ అవసరాలకు ఉపయోగపడేలా ప్రణాళికాబద్ధంగా భద్రపర్చుకోవాలి అని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్, ఏసీపీ సురేంద్ర, ఆర్.ఐ. సతీష్, స్పర్జన్‌తో పాటు పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది, పదవీవిరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కాకతీయ విశ్వవిద్యాలయంలో టాలీప్రైమ్ పై ఒక రోజు వర్క్‌షాప్

**అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్‌లో టాలీప్రైమ్ కీలక పాత్ర**
**ఉత్సాహంగా 180 మంది విద్యార్థుల స్పందన**




**హన్మకొండ, 2 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో టాలీప్రైమ్ కాన్సెప్ట్‌లు, ఫీచర్లు, ప్రాక్టికల్ వినియోగం" అనే అంశంపై ఒక రోజు వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 180 మంది విద్యార్థులు చురుకుగా పాల్గొని విశేష స్పందన వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయ సెమినార్ హాల్‌లో జరిగిన ఈ సెషన్‌లో, ప్రపంచవ్యాప్తంగా 8 మిలియన్లకు పైగా వినియోగదారులను కలిగి ఉన్న ప్రముఖ బిజినెస్ సాఫ్ట్‌వేర్ అయిన టాలీప్రైమ్ ప్రాముఖ్యతను నిపుణులు విద్యార్థులకు వివరణాత్మకంగా తెలిపారు. భారతదేశంలో అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్ విభాగంలో టాలీప్రైమ్ దాదాపు 80% మార్కెట్ షేర్‌ను కలిగి ఉండటం విద్యార్థుల్లో మరింత ఆసక్తిని రేకెత్తించింది. వర్క్‌షాప్‌లో భాగంగా టాలీప్రైమ్ ముఖ్య ఫీచర్లు, వినియోగ విధానాలు, రియల్‌టైమ్ ప్రాక్టికల్ అప్లికేషన్‌లపై విద్యార్థులకు లోతైన అవగాహన కల్పించబడింది. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అమర వేణి, ప్రొఫెసర్ రాజేందర్ కట్ల (కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్), ప్రొఫెసర్ వరలక్ష్మి (డీన్, కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్), ప్రొఫెసర్ నరసింహచారి (ప్రిన్సిపల్, యూనివర్సిటీ పీజీ కాలేజ్ సుబేదారి), డాక్టర్ ఫణీంద్ర కుమార్, డాక్టర్ ప్రగతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుట్కా, పాన్ మసాలా పరిశ్రమపై కేంద్రం కొత్త చట్టం

**యంత్రాల సామర్థ్యంపై పన్ను విధింపు**



**న్యూఢిల్లీ, 2 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

దేశంలో నియంత్రణ లేకుండా పెరుగుతున్న గుట్కా, పాన్ మసాలా పరిశ్రమను కట్టడి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. 'హెల్త్ సెక్యూరిటీ టు నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్, 2025' పేరుతో కొత్త చట్టాన్ని రూపొందించి, దీనిని పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్నారు. ఈ చట్టం అమల్లోకి వస్తే, గుట్కా-పాన్ మసాలాపై ఇప్పటివరకు ఉన్న పన్ను విధానం పూర్తిగా మారనుంది. కొత్త చట్టం ప్రకారం, పొగాకు ఉత్పత్తులపై పన్ను తుది ఉత్పత్తి పరిమాణం ఆధారంగా కాకుండా, వాటి తయారీకి ఉపయోగించే యంత్రాల ఉత్పత్తి సామర్థ్యం ఆధారంగా విధించనున్నారు. చేతితో తయారు చేసే యూనిట్లు కూడా ప్రతి నెలా తప్పనిసరిగా నిర్ణీత మొత్తంలో సెస్ చెల్లించాలి. ఉత్పత్తి జరిగిందా లేదా అన్నది సంబంధం లేకుండా నెలవారీగా సెస్ చెల్లించడం తప్పనిసరి. యంత్రాలు లేదా యూనిట్ 15 రోజులకు మించి పనిచేయనప్పుడు మాత్రమే మినహాయింపు లభిస్తుంది. ఈ బిల్లులో నిబంధనలు కఠినతరం చేయబడ్డాయి. ప్రతి తయారీదారు తప్పనిసరిగా ప్రభుత్వ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి, నెలవారీ రిటర్నులను సమర్పించాలి. అవసరమైతే అధికారులు ఎప్పుడైనా తనిఖీలు, ఆడిట్లు, విచారణలు నిర్వహించవచ్చు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే ఐదేళ్ల వరకు జైలు శిక్ష, భారీ జరిమానాలు విధించేలా ప్రతిపాదనలు ఉన్నాయి. అవసరమైతే ప్రభుత్వం సెస్సును రెట్టింపు చేసే అధికారాన్ని తన వద్దే ఉంచుకుంది. అదే సమయంలో, సిగరెట్లపై జీఎస్టీ పరిహార సెస్సును కేంద్ర ఎక్సైజ్ చట్టం పరిధిలోకి మార్చేందుకు మరో ప్రత్యేక బిల్లును కూడా ప్రవేశపెట్టనుంది. అయితే, ఈ మార్పుల వల్ల గుట్కా, పాన్ మసాలా లేదా సిగరెట్ల ధరల్లో ఏ మార్పు ఉండదని, వినియోగదారులపై అదనపు భారం పడదని అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుత పన్ను రేట్లు యథాతథంగానే కొనసాగుతాయని, పన్నుల వసూలు విధానాన్ని క్రమబద్ధీకరించడం, పారదర్శకత పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

## బీజేపీ అభ్యర్థులను గెలిపించి గ్రామాభివృద్ధి సాధించాలి

**వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్**



**వరంగల్, హన్మకొండ, డిసెంబర్ 2(జై భీమ్ న్యూస్)**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించడం ద్వారానే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమని వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గంట రవికుమార్ తెలిపారు. హసన్‌పర్తి మండల పరిధిలోని జయగిరి, మడిపల్లి, అనంతసాగర్ గ్రామాల సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్లను ఈ రోజు అనంతసాగర్ క్లస్టర్‌లో దాఖలు చేయించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, గడల కుమార్, రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్, మండల అధ్యక్షులు మారం తిరుపతి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన రవికుమార్, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీ చివరకు కేవలం 17 శాతానికి పరిమితమైందని, దీంతో బీసీ వర్గాలు తీవ్రమైన మోసానికి గురి అయ్యాయని విమర్శించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం అందించే నిధుల వల్లేనని, అయితే రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను సక్రమంగా వినియోగించడంలో విఫలమవుతోందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ నాయకులకు సూచించారు. సర్పంచ్ స్థాయి నుంచి జెడ్పీటీసీ వరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని, గ్రామాలు బలోపేతం కావాలంటే బీజేపీ అభ్యర్థులు గెలవాల్సిన అవసరం ఉందని రవికుమార్ అన్నారు. 2023లో కాంగ్రెస్ ప్రకటించిన మహాలక్ష్మి, రైతు భరోసా వంటి ఆరు ప్రధాన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ చేసినట్టే కాంగ్రెస్ కూడా అవినీతికి పాల్పడుతోందని, ప్రభుత్వంలో మంత్రులు%-%నాయకుల మధ్య ఉన్న అంతర్గత విభేదాలు పాలనపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, దీనిపై బీజేపీ పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలకు సిద్ధమవుతోందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ పరస్పరం కుమ్మక్కై తమ వైఫల్యాలను దాచేందుకు ప్రయత్నిస్తున్నాయని, ఈ పరిస్థితుల్లో ప్రజలు ప్రత్యామ్నాయంగా బీజేపీని ఆదరిస్తున్నారని రవికుమార్ పేర్కొన్నారు. బీజేపీ బలపర్చిన అభ్యర్థులకు ఓటేసి గెలిపించి గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.

## గద్వాల ఎస్సీ హాస్టల్‌లో దారుణం

**జోగులాంబ గద్వాల,డిసెంబర్ 2(ఆర్ఎన్ఎ):**

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎస్సీ వసతిగృహంలో కలుషిత ఆహారం తిని 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. మంగళవారం ఉదయం అల్పాహారం తిన్న విద్యార్థులు యథావిధిగా పాఠశాలకు వెళ్లారు. అరగంట అనంతరం విద్యార్థులకు వాంతులు కావడంతో.. వారిని ఆస్పత్రికి తరలించారు. ఉదయం పెట్టిన ఉప్మాలో పురుగులు వచ్చాయని, ఆ విషయాన్ని వార్డెన్‌కు చెప్పడంతో పారవేశారని విద్యార్థులు తెలిపారు. ఆ తర్వాత అరటిపళ్లు, బిస్కెట్లు తిని స్కూల్‌కి వెళ్లారు. కొద్దిసేపటికే కడుపునొప్పి, వాంతులైనట్లు విద్యార్థులు చెబుతున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# పింగిళి మహిళా కళాశాల జాతీయ గ్రంథాలయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ



**హన్మకొండ, 2 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి), హనుమకొండ గ్రంథాలయ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జనవరి 8, 9 తేదీల్లో జరగనున్న రెండు రోజుల జాతీయ సదస్సు బ్రోచర్ను హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఏ. వెంకట్ రెడ్డి మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ ఇన్ అకాడమిక్ లైబ్రరీస్: నావిగేటింగ్ ఛాలెంజెస్ అండ్ లావరేజింగ్ ఆపర్చునిటీస్ అనే అంశంపై ఈ జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఏ. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ఆధునిక డిజిటల్ యుగంలో గ్రంథాలయాల ఆధునీకరణ విద్యార్థుల జ్ఞానసంపాదనలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. పింగిళి మహిళా కళాశాల నిర్వహించబోయే ఈ జాతీయ సదస్సు విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకుల పరిశోధనా ఆసక్తిని పెంపొందించడంతో పాటు వినూత్న సమాచార సముపార్జనకు మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. కళాశాల ప్రిన్సిపాల్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ కళాశాలలో ఇప్పటివరకు పలు జాతీయ సదస్సులు విజయవంతంగా నిర్వహించామని, విద్యార్థులు పరిశోధనా నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి, డిజిటల్ సమాచారాన్ని వినియోగించి పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడానికి ఈ తరహా సదస్సులు ఎంతో దోహదపడతాయని తెలిపారు. సదస్సు కన్వీనర్ డా. బి. యుగంధర్ మాట్లాడుతూ టీఎస్‌హెచ్ఈసీ సౌజన్యంతో నిర్వహించనున్న ఈ జాతీయ సదస్సులో ఆచార్యులు, విద్యావేత్తలు, పరిశోధకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. హనుమకొండ కలెక్టరేట్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొ. బి. చంద్రమౌళి, ఐక్యుఏసీ కోఆర్డినేటర్ డా. బి. సురేష్ బాబు, గ్రంథాలయ విభాగాధిపతి డా. బి. యుగంధర్, డా. సారంగపాణి, ఎస్. మధు, డా. ప్రశాంతి, డా. పి. రాజిరెడ్డి, రామ రత్నమాల తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# హిల్ట్ పాలసీపై బిఆర్ఎస్ పోరుబాట

## ఎనిమిది బృందాలతో ఆయా ప్రాంతాల్లో పరిశీలన


## నేటి నుంచి రెండ్రోజులు ఎనిమిది బృందాల పర్యటన

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ వెల్లడి

**హైదరాబాద్,డిసెంబర్ 2(ఆర్ఎన్ఎ):**

గ్రేటర్ పరిధిలోని రూ.5లక్షల కోట్ల విలువైన పారిశ్రామిక భూములను హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్ఫర్మేషన్ పాలసీ హిల్ట్ పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. ఇందులో భాగంగా పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా సీనియర్ నాయకులతో కూడిన నిజనిర్ధారణ బృందాలను నియమించారు. ఈ మేరకు పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, క్షేత్రస్థాయి పర్యటనలపై దిశానిర్దేశర చేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ప్రభుత్వాలు పరిశ్రమల స్థాపన కోసం, ఉపాధి కల్పన కోసం అతి తక్కువ ధరకే కేటాయించిన భూములను, ఇప్పుడు 'మల్టీ యూజ్ జోన్' పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మారుస్తున్నారని ఆరోపించారు. సుమారు 9,300 ఎకరాల భూములను మార్కెట్ విలువ కంటే అతి తక్కువకు, కేవలం ఎస్ఆర్ఓ రేటులో 30 శాతానికే రెగ్యులరైజ్ చేసి, సుమారు రూ. 5 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టే కుట్ర జరుగుతోందని పేర్కొన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టడానికి, కనీసం స్మశాన వాటికలకు కూడా స్థలాలు లేవని చెబుతున్న ప్రభుత్వం, వేల కోట్ల విలువైన భూములను మాత్రం ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నదని మండిపడ్డారు.ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక వాడలను 8 క్లస్టర్లుగా విభజించి, పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో బృందాలు పర్యటించనున్నాయి. అక్కడ స్థానిక నాయకులను, ప్రజలను కలుపుకొని వాస్తవ మార్కెట్ విలువకు, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఉన్న భారీ వ్యత్యాసాన్ని ప్రజల ముందు ఉంచనున్నారు. వీటితో పాటు అక్కడి పారిశ్రామిక వాడల ద్వారా ప్రజా ఉపయోగ కార్యక్రమాలు ఏమేమి చేయవచ్చు, అక్కడి స్థానిక ప్రజల సుదీర్ఘకాలం డిమాండ్లను ఆకాంక్షలను కూడా పార్టీ నేతలు తెలుసుకోనున్నారు. ఒకప్పుడు అక్కడ పారిశ్రామిక వాడల ఏర్పాటు కోసం ప్రజలు భూములు ఇచ్చిన తీరును ప్రభుత్వం కేటాయించిన తీరును వాటిని అత్యంత చవకగా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వాలు కట్టబెట్టిన అంశాన్ని, వాటి ఉద్దేశాలను పార్టీ నేతల బృందాలు ప్రస్తావించనున్నాయి.డిసెంబర్ 3, 4 తేదీల్లో హిల్ట్ పాలసీ స్కామ్‌పై నిజనిర్ధారణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన ఎనిమిది బృందాలు ఆయా ప్రాంతాల్లో పర్యటించనున్నాయి. ఇందులో భాగంగా..క్లస్టర్-1లో సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు నేతృత్వంలో మాజీమంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మెదక్ ఎమ్మెల్యేల బృందం పాశమైలారం, పటాన్ చెరువు, రామచంద్రాపురం ప్రాంతాలను సందర్శించనున్నారు. క్లస్టర్-2లో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి నేతృత్వంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణీ దేవి, ఉప్పల్ నాయకులు కలిసి నాచారం, మల్లాపూర్, ఉప్పల్, చర్లపల్లి ప్రాంతాల్లో పర్యటిస్తారు. క్లస్టర్-3లో శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి నేతృత్వంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావుతో కూడిన బృందం మౌలాలి, కుషాయిగూడ పారిశ్రామిక వాడల్లో పర్యటిస్తారు. క్లస్టర్-4లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానందతో కలిసి జీడిమెట్ల, కూకట్‌పల్లి ప్రాంతాల్లో పర్యటించనున్నారు.క్లస్టర్-5లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, ఎమ్మెల్సీ నవీన్ రావు సనత్ నగర్, బాలానగర్ ఏరియాలను పరిశీలిస్తారు.క్లస్టర్-6లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మేడ్చల్ ఇండస్ట్రియల్ పార్కుకు వెళ్తారు.క్లస్టర్-7లో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, స్వామి గౌడ్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, పటోళ్ల కార్తిక్ రెడ్డి.. కాటేదాన్, హయత్‌నగర్‌లో పర్యటిస్తారు. క్లస్టర్-8లో మాజీ మంత్రి మహ్మూద్ అలీ, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎండీ సలీం, చందులాల్‌తో కూడిన బృందం బారాదరి పారిశ్రామిక వాడను సందర్శించి వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తారు.

# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నాగారం-సిద్ధాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్లు



**హాసన్‌పర్తి, డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

హాసన్‌పర్తి మండలంలోని నాగారం, సిద్ధాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు చందరాజు లావణ్య, మందరాజు నామినేషన్లను వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే నాగరాజు ఆధ్వర్యంలో, కార్యకర్తలు%-%ప్రజాప్రతినిధుల సమక్షంలో ఈరోజు దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వంతో కలిసి పనిచేసే నాయకులను ప్రజలు సర్పంచులుగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలే ఇప్పుడు స్థానిక ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి పార్టీని శక్తివంతం చేయాలని ఆయన కోరారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా శ్రమించి ప్రతి గ్రామంలో సర్పంచ్ పదవులను గెలుచుకోవాలని, గ్రామాల అభివృద్ధిని కాంగ్రెస్ పథకాల ద్వారా మరింత వేగవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు, బీజేపీ%-%టీఆర్ఎస్ పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు చేస్తున్న నాటకాలను, గతంలో చేసిన మోసాలను గ్రామస్తులకు స్పష్టంగా చెప్పాలని పిలుపునిచ్చారు. పల్లెల అభివృద్ధిని నిజంగా కోరుకునే వారిని మాత్రమే సర్పంచులుగా ఎన్నుకోవాలి. ప్రభుత్వంతో సమన్వయం ఉండే నాయకులు గెలిస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి. గత పాలకులను తిరిగి ఎన్నుకుంటే అభివృద్ధి నిలిచిపోతుంది, అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ పేదల పార్టీ అని, పేద%-%బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హాసన్‌పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్, ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అన్యాయానికి అండగా బీఆర్ఎస్ లీగల్ సెల్

## తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల సేవలు చిరస్మరణీయం




**హన్మకొండ, 2 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

కేసీఆర్ దీక్షా దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల పాత్ర అనే అంశంపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ రావు, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు మరియు బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరై న్యాయవాదుల సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణకు అన్యాయం జరుగుతోందని రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ఆధారంగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటాన్ని మొదటిగా న్యాయవాదులే ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. ఉద్యమ సమయంలో న్యాయవాదులు చేసిన న్యాయపోరాటం వేలాది మంది ఉద్యమకారులకు రక్షణగా నిలిచిందని, కోర్టుల ఆవరణలలో కూడా ఉద్యమాలను నడిపిన ఘనత న్యాయవాదులదేనని ఆయన స్పష్టం చేశారు. స్వరాష్ట్రం వచ్చిన తర్వాత న్యాయవాదుల సంక్షేమానికి నిధులు, కొత్త కోర్టులు, మౌలిక సదుపాయాల ఏర్పాటులో కేసీఆర్ ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని వివరించారు. న్యాయవాద వృత్తి నుంచి వచ్చిన తనతో పాటు మరికొంతమందికి కేసీఆర్ రాజకీయ అవకాశాలు కల్పించారని చెప్పిన వినోద్ కుమార్, రాబోయే మూడు సంవత్సరాల్లో కూడా ఉద్యమ స్ఫూర్తితో బీఆర్ఎస్‌కు అండగా నిలవాలని న్యాయవాదులను కోరారు. కార్యక్రమంలో మాట్లాడిన జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల పోరాటం అపారమని పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా న్యాయవాదులు నాడు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన విషయాన్ని గుర్తుచేశారు. ఉద్యమకారులపై పెట్టిన తప్పుడు కేసులను వాదిస్తూ వారిని కాపాడి తెలంగాణ ఉద్యమాన్ని బతికించడంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ పాలనలో బీఆర్ఎస్ శ్రేణులపై నమోదవుతున్న తప్పుడు కేసులను కోర్టుల్లో ఛేదిస్తూ న్యాయవాదులు పార్టీకి బలమైన అండగా నిలుస్తున్నారని చెప్పారు. లగచర్ల రైతులు, ఫార్మా రైతులు, ట్రిపుల్ ఆర్ బాధితులు, హైడ్రా బాధితులు వంటి ఎవరికైనా అన్యాయం జరిగితే బీఆర్ఎస్ లీగల్ సెల్ వారి తరపున పోరాడుతూ న్యాయం సాధింపజేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ వంటి నాయకులపై కేసులు నమోదైన సందర్భాల్లో కూడా లీగల్ సెల్ కోర్టుల్లో వాదించి రక్షించిందని ఆయన తెలిపారు. న్యాయవాదులు నాడు రాష్ట్ర సాధనలో చేసిన సేవలాగే నేడు రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని అడ్డుకునే పోరాటంలో బీఆర్ఎస్ నాయకులకు అండగా నిలుస్తున్నారని వినయ్ భాస్కర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వరంగల్%-%హనుమకొండ బీఆర్ఎస్ లీగల్ సెల్ గౌరవాధ్యక్షులు సహోదర్ రెడ్డి, జనార్ధన్ గౌడ్, శ్యామ్ సుందర్, లీగల్ సెల్ బాధ్యులు శివరాజ్, నాయిని రవి, శ్రీరామ్ కిరణ్, అంజయ్య గౌడ్, వసంత్ యాదవ్, వేణు పటేల్, అరుణ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# టీబీ నియంత్రణకు స్క్రీనింగ్ పరీక్షలు వేగవంతం చేయాలి






## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హన్మకొండ, 2 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

జిల్లాలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ అమలును మరింత వేగవంతం చేయాలని, ముఖ్యంగా ప్రభావిత గ్రూపులపై స్క్రీనింగ్ పరీక్షలను నిర్దేశిత కాలంలో పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో పట్టణ ఆరోగ్య కేంద్రాలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బందితో ఆరోగ్య కార్యక్రమాలపై జరిగిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో మొత్తం 1,98,000 ప్రభావిత గ్రూపులకు స్క్రీనింగ్ నిర్వహించాల్సి ఉండగా, ఇప్పటి వరకు 1,30,049 మందికి మాత్రమే స్క్రీనింగ్ పూర్తయిందని కలెక్టర్ వెల్లడించారు. ముఖ్యంగా వడ్డేపల్లి, లష్కర్ సింగారం, కడిపికొండ ఆరోగ్య కేంద్రాల్లో స్క్రీనింగ్ శాతం తక్కువగా ఉండటంపై వాటి వైద్యాధికారులను ప్రశ్నించి కారణాలు తెలుసుకున్నారు. కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా టీబీ నిర్మూలన లక్ష్యంతో చేపట్టిన 'టీబీ ముక్త్ భారత్' కార్యక్రమం అత్యంత ప్రాధాన్యత కలిగినదని తెలిపారు. దీనిలో భాగంగా స్క్రీనింగ్, ఎక్స్%-%రే, నాట్ పరీక్షలను లక్ష్యాల ప్రకారం పూర్తిచేయాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం అందించిన మొబైల్ ఎక్స్%-%రే యూనిట్ వినియోగాన్ని సమర్థంగా ప్రణాళికబద్ధంగా ఉపయోగించి, ఎక్స్%-%రే పరీక్షలు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ పరీక్షల సంఖ్యను పెంచాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో స్క్రీనింగ్ మెరుగ్గానే జరుగుతున్నప్పటికీ, పట్టణ ప్రాంతాల్లో శాతం గణనీయంగా తక్కువగా ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. అందుచేత పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రత్యేక స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, టీబీ ముక్త్ భారత్, ఎన్సిడి, మాతా%-%శిశు సంక్షేమంతో పాటు అన్ని ఆరోగ్య కార్యక్రమాలను లక్ష్యాల ప్రకారం అమలు చేయాలని, లక్ష్యాలు చేరుకోలేని కేంద్రాలపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల నమోదు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల శాతం పెంపు, టీబీ నియంత్రణ చర్యల పురోగతిపై వివరాలు వెల్లడించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 100 శాతం ప్రసవాలు జరగ?? కృషి చేసిన ఆరుగురు ఆశా కార్యకర్తలను శాలువాలతో సత్కరించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ మదన్ మోహన్ రావు, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి, పీవోడిటి డాక్టర్ ప్రభుదాస్, డాక్టర్ జ్ఞానేశ్వర్, డెమో వి. అశోక్ రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.